తెలుగు దినపత్రిక

RNI/PRGI : TGTEL/26/A2468

త్రినేత్ర

ట్రూత్‌లైన్

నిజం నిక్కచ్చిగా.. నిరంతరం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

రెండు తెలుగు రాష్ట్రాల్లో -
త్రినేత్ర ట్రూత్‌లైన్ తెలుగు దిన పత్రికలో

జిల్లా బ్యూరో, జిల్లా స్టాఫ్- డివిజన్ అసెంబ్లీ ఇంఛార్జీలు
మండల రిపోర్టర్ కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబరు

94419 29000

సంపుటి : 01 సంచిక : 204 ఎడిటర్ : పెరిక అభిలాష్ శనివారం 14-11-2026 పేజీలు : 4 వెల: రూ.2

www.youtube.com/@Thrinethra Truthlinenews | thrinethratruthline_news | Thrinethra Truthline News | www.epaperthrinethratruthline.co.in/

‘నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు’..

ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



ఢిల్లీ: (త్రినేత్ర ట్రూత్‌లైన్)

ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తున్నారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నిర్వహించిన ‘ఆస్క్ మీ’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు తన ఫోన్‌ను పైకి ఎత్తి చూపిస్తూ.. ట్యాపింగ్ జరిగినట్లు తన దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయన్నారు. ఆ విషయం ప్రధానికి కూడా బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఇదే వేదికగా ప్రధాని మోదీ బహిరంగ చర్చ జరపాలని రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ముఖాముఖి చర్చ జరిగితే ఎవరు దేశద్రోహి, విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరూ ఉన్నారో అర్థమవుతుందని రాహుల్ పేర్కొన్నారు. కాగా, గతంలో కూడా పెగాసస్ స్పైవేర్ ద్వారా తనతో పాటు పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్లను కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు ట్యాపింగ్ చేస్తున్నాయని ఆయన ఆరోపించిన విషయం తెలిసిందే. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ వాదనలను తీవ్రంగా ఖండించింది. ఇదే అంశాన్ని శుక్రవారం రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. ఏదేమైనప్పటికీ, రాహుల్ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

పింక్ లైన్ మెట్రోను ప్రారంభించిన ప్రధాని మోదీ

జాతీయం:

ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూరులో శుక్రవారం పింక్ లైన్ మెట్రో లాంఛనంగా ప్రారంభించారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మెట్రో ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తావరెకెరె మెట్రో స్టేషన్‌లో మోదీ, డీకే శివకుమార్ పచ్చజెండా ఊపడంతో ఈ పింక్ లైన్ ప్రారంభమైంది. ఆ తరువాత తావరెకెరె నుంచి ఐఐఎంబీ వరకు ఇరు నాయకులూ మెట్రోలోనే ప్రయాణించారు.

మరో కీలక మైలురాయి..

బెంగళూరు మెట్రో చరిత్రలో పింక్ లైన్ మరో కీలక మైలురాయిగా మారనుంది. దీని ప్రారంభంతో ఆ మెట్రో నెట్‌వర్క్ 103.6 కిలోమీటర్లకు చేరింది. తొలి విడతలో భాగంగా 7.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ పింక్ లైన్ ప్రారంభమైంది. అలాగే ఏడు మెట్రో స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 21.25 కిలోమీటర్ల మేర పింక్ లైన్ నిర్మాణం జరుగుతోంది. ఈ లైన్‌లో మొత్తం 18 స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ ఎలివేటెడ్ మార్గం నిర్మాణానికి సుమారు రూ.3,470 కోట్ల వ్యయం కానుంది.



కాగా రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అన్నారు.

ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డి పాలన ప్రమాద కారం: మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, నవంబర్ 13, (త్రినేత్ర ట్రూత్‌లైన్)ఎల్ నినో కంటే రేవంత్ రెడ్డి పాలన ఎంతో ప్రమాదకరమని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ భూము ల వేలం వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో హుడా ట్రక్ పార్క్ వద్ద ఈ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, కుర్మయ్యగారి నవీన్ కుమార్ లతో కలిసి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లా డుతూ.. ట్రక్ పార్క్ భూములను ప్రజా అవసరాల కోసమే వినియోగించాలని, వాణిజ్య కార్యకలా పాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ఉపయో గించకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని అన్నారు. ప్రజా అవనరాలకు వినియోగించాలని వదిలిన భూములను విక్రయించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించడం చట్టవ్యతిరేకమని హరీష్ రావు ఆరోపించారు. ప్రజల అవసరాల కోసం కేటాయించిన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

కులం ఎవరి భవిష్యత్తును నిర్ణయించకూడదు

మంత్రి సీతక్క



హైదరాబాద్, నవంబర్ 13, (త్రినేత్ర ట్రూత్‌లైన్)సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం, ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సామాజిక న్యాయం అనేది కేవలం ఒక సిద్ధాంతం కాదని, తరతరాలుగా వివక్షకు గురైన వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించే బాధ్యత అని స్పష్టం చేశారు. మాదాపూర్ హెచ్ఐసీసీలోని భారత్ సమ్మిట్--2026లో భాగంగా నిర్వహించిన సామాజిక న్యాయంపై చర్చలో మంత్రి సీతక్క ప్రసంగించారు. తెలంగాణలోని ఒక మారుమూల ఆదివాసీ గ్రామం నుంచి వచ్చి నేడు మంత్రిగా ప్రజల ముందు నిలబడటం తన జీవిత ప్రయాణంలో ఎన్నో పోరా టాలు, ఉద్యమాలు, విద్య, ప్రజాసేవల ఫలితమని తెలిపారు. తనలాంటి గ్రామాల్లో ఎంతోమంది అమ్మాయిలకు ఎన్నో కలలు ఉన్నాయని, కానీ సరైన అవకాశాలు లేక వారి ప్రతిభ వెలుగులోకి రావడం లేదని అన్నారు. ప్రతిభ లేక వెనుకబడటం లేదని, అవకాశాలు అందక వెనుకబడుతున్నారని పేర్కొ న్నారు. సామాజిక న్యాయం అంటే ప్రతి ఒక్కరికీ గౌరవం, ప్రాతినిధ్యం, నమాన అవకాశాలు కల్పించ డమేనని, వ్యక్తి విలువను కులం ఆధారంగా నిర్ణయిం చకూడదని అన్నారు. నమాజంలో ఉన్న అనమానతల ను తొలగించేందుకు కేవలం మంచి ఉద్దేశాలు సరిపోవని, విధానపరమైన, నిర్మాణాత్మక మార్పులు అవసరమని పేర్కొన్నారు. ఒక సమాజం సాధించిన అభివృద్ధిని ఆ సమాజంలోని మహిళల పురోగతి ఆధారంగా అంచనా వేయాలని డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ చెప్పిన మాటలను గుర్తుచేశారు. మహిళలను కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా పారిశ్రామికవేత్తలు, ఉ పాధి కల్పించేవారు, నిర్ణయాధి కారులు, నాయకులుగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి భవనాల ద్వారా గ్రామీణ మహిళలకు మార్కెట్ అవకాశాలు కల్పిస్తున్నామని, మహిళలు అవకాశాల కోసం గ్రామాలను వదిలి వెళ్లకుండా, అవకాశాలే వారి వద్దకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు. కులగణన సమాజంలో విభజనలు సృష్టించడ ని, తరతరాలుగా కొనసాగుతున్న అసమానతలను వెలుగులోకి తెస్తుందని మంత్రి సీతక్క అన్నారు. కులగణన అనేది సమాజానికి ఎక్స్‌రే లాంటిదని, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని సమాన అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన నిర్వహించి కులాల వారీగా గణాంకాలను ప్రకటించడం ద్వారా సామాజిక న్యాయం దిశగా ముందడుగు వేశామని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కూడా ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న ‘జితీ్న ఆబాదీ ఉత్నా హక్’ నినాదం జనాభా ప్రాతిపదికన హక్కులు, ప్రాతినిధ్యం కల్పించాలనే భావనను ప్రతిబింబిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని, ప్రాతినిధ్యం వారి గొంతుకకు బలాన్నిస్తుందని, నిర్మాణాత్మక మార్పులే సమానత్వాన్ని సాధ్యం చేస్తాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం మరో తరం కూడా ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండకూడదని, అది భవిష్యత్తులో అందించే హామీ కాదని, ప్రస్తుత తరానికి దక్కాల్సిన హక్కు అని స్పష్టం చేశారు. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చెప్పినట్లు న్యాయం ఆలస్యమైతే అది న్యాయాన్ని నిరాకరించడమేనని గుర్తుచేశారు.

సామాజిక న్యాయం అమలులో తెలంగాణ దేశానికే రోల్ మోడల్: పొన్నం



హైదరాబాద్, నవంబర్ 13, (త్రినేత్ర ట్రూత్‌లైన్) :సామాజిక న్యాయాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరుగుతున్న ‘భారత్ సమ్మిట్-2026’లో భాగంగా ‘తెలంగాణ రైజింగ్ – సామాజిక న్యాయం’ అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో ఆయన మాట్లాడారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లే, ఎంపిరికల్ డేటా ఆధారంగా దేశంలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

కులగణనతో చారిత్రాత్మక అడుగు:

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, న్యాయ్ యాత్ర స్ఫూర్తితో, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సమగ్ర కులగణన సర్వే నిర్వహించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. లక్ష మంది సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సేకరించిన డేటా ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 56.36 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. కులగణన అనేది కులాలను విభజించడానికి కాదని, తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడానికి అని స్పష్టం చేశారు. ఈ డేటాపై అధ్యయనం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేశామని, ఇందులో ప్రొఫెసర్ కంచె ఐలయ్య వైస్ చైర్మన్‌గా, ముత్యం బల్గారి సభ్యుడిగా ఉన్నారని వివరించారు.

వరికి ప్రత్యామ్నాయంగా కొత్త పంటలు..

రబీ సాగుపై కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 13,(త్రినేత్ర ట్రూత్‌లైన్):రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళికను రూపొందించి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో వ్యవసాయం, ధాన్యం కొనుగోళ్లు, విద్య, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, గ్రామీణ ఉపాధి హామీ పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తూ.. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరికి ప్రత్యామ్నాయంగా ఉ ద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని తెలిపారు. సూక్ష్మ సేద్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.**ధాన్యం కొనుగోళ్లలో రూ.500 బోనస్**ధాన్యం కొనుగోళ్లలో రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందేలా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలను పూర్తిగా సిద్ధం చేసి ధాన్యం సేకరణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి సూచన

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి పరీక్షలపై అవగాహన

కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్ష



(త్రినేత్ర ట్రూత్‌లైన్)వర్ధన్నపేట:

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుపై దృష్టి సారించి రానున్న సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి సూచించారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా ప్రణాళికాబద్ధంగా చదివి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి త్వరలో నిర్వహించనున్న సెమిస్టర్ పరీక్షలపై అవగాహన కల్పించారు. డిగ్రీ పరీక్షలకు పరీక్షా కేంద్రాన్ని కూడా ఇదే కళాశాలలో ఏర్పాటు చేసిన నేపథ్యంలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించి ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని, తమ విజయాలతో కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

హోంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ పెద్దపీట - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

10 మంది హోంగార్డులకు వివిధ సంక్షేమ ప్రయోజనాల కింద రూ.3.43 లక్షల ఆర్థిక సాయం

నల్లగొండ, నవంబర్ 13 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి): హోంగార్డుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. పోలీస్ శాఖలో కీలక భాగస్వాములుగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (హోంగార్డ్స్), హైదరాబాద్ వారి ఆమోదంతో సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుంచి నల్లగొండ జిల్లాకు చెందిన 10 మంది హోంగార్డులకు మొత్తం రూ.3,43,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందులో వైద్య చికిత్స కోసం ఇద్దరికి రూ.20 వేలు, మెరిట్ స్కాలర్‌షిప్‌ల కింద ఇద్దరు హోంగార్డుల పిల్లలకు రూ.3 వేలు, మరణ ప్రయోజనాల కింద నాలుగు కుటుంబాలకు రూ.60 వేలు, పదవీ విరమణ ప్రయోజనాల కింద ఇద్దరు హోంగార్డులకు రూ.2.60 లక్షలు అందజేశారు. వైద్య సహాయం కింద హెచ్‌జీ నంబర్ 407 ఎం. సుగుణమ్మ, హెచ్‌జీ నంబర్ 611 ఆర్. మోహన్‌కు, మెరిట్ స్కాలర్‌షిప్‌ల కింద హెచ్‌జీ నంబర్ 463 ఎం.డి. జుబేర్ పాషా, హెచ్‌జీ నంబర్ 211 ఎల్. ఆంజనేయ చారి పిల్లలకు ఆర్థిక సాయం మంజూరైంది. అదేవిధంగా మరణ ప్రయోజనాల కింద హెచ్‌జీ నంబర్ 482 మా. షౌకత్ అలీ, హెచ్‌జీ నంబర్ 195 కె. నాగేందర్, హెచ్‌జీ నంబర్ 126 వి. వెంకటేశ్వర్లు, హెచ్‌జీ నంబర్ 42 ఎస్‌కే. లతీఫ్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద హెచ్‌జీ నంబర్ 589 పి. వెంకట చారి, హెచ్‌జీ నంబర్ 1067 పి. మహాలక్ష్మిలకు ఆర్థిక సాయం మంజూరైంది. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి విధుల్లో నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి, ఆపద సమయంలో వారికి, వారి కుటుంబాలకు అండగా నిలవడం పోలీస్ శాఖ బాధ్యతని పేర్కొన్నారు. అర్హులైన హోంగార్డులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం సకాలంలో అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హోంగార్డులు విధులను అంకితభావంతో, క్రమశిక్షణతో నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కళ్యాణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



‘గెలుపు తథ్యం.. బాధ్యత నాది’

నారాయణపేటలో టీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

ఓటును అమ్ముకోవద్దని విజ్ఞప్తి

విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం ద్వారానే వ్యవస్థలో మార్పు సాధ్యం

టీఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజప్రభాకర్



(త్రినేత్ర ట్రూత్‌లైన్) నారాయణపేట:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి లోనుకాకుండా, తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా ఓటు వేయాలని టీఆర్ఎస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజ ప్రభాకర్ పట్టభద్రులను కోరారు. ఈ క్రమంలో తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆకాశ్ కొల్లూరు నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం నారాయణపేటలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజ ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. విద్యావంతులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడికి అవకాశం కల్పించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఎంతో విలువైనదని డబ్బు ప్రలోభాలకు తలొగ్గకుండా అభ్యర్థి ఆలోచనలు, ప్రజా సమస్యలపై పోరాడే తత్వాన్ని పరిశీలించి ఓటు వేయాలని సూచించారు. వట్టభద్రుల గొంతుకగా మండలిలో తమ అభ్యర్థి నిలబడతారని ధీమా వ్యక్తం చేశారు. విద్యావంతుల సమస్యలు, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేసే నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి డాక్టర్ రఘు, ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి రంజిత్ కుమార్ గంగోళ్ల, నారాయణపేట ఇన్‌ఛార్జి గవినోళ్ల శ్రీనివాస్, మక్తల్ ఇన్‌ఛార్జి, మాజీ జడ్పీటీసీ సీహెచ్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై కేంద్రం అప్రమత్తంగా ఉండాలి

పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఆటంకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వంటగ్యాస్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సూచించారు. క్రూడాయిల్, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ రవాణా, ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలు నిరంతరాయంగా కొనసాగేందుకు పటిష్ట మైన ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ హాలులో శుక్రవారం పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో ఎంపీ రవిచంద్ర పాల్గొని పలు సూచనలు చేశారు. వంట గ్యాస్ కొరత తలెత్త కుండా వినియోగదారులకు సకాలం లో సేవలు అందించాలని, ఇంధన వృథాను పూర్తిగా అరికట్టేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్టమైన భద్రతా ప్రణాళికలు అమలు చేయా లని కోరారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతోపాటు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, వివిధ చమురు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పోటీల్లో కోహెడ ‘గ్రేస్ చిల్డ్రన్స్ స్కూల్’ విద్యార్థుల ప్రభంజనం

10 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్న విద్యార్థులు

విజేతలను ప్రత్యేకంగా అభినందించిన పాఠశాల డైరెక్టర్ అల్లం రత్నా రెడ్డి

(త్రినేత్ర ట్రూత్‌లైన్) అబ్దుల్లాపూర్‌మెట్:

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ మరియు సుస్థిరాభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆదర్శ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ స్టూడెంట్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్’లో కోహెడ గ్రేస్ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏకంగా 10 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్ సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. పాఠశాల ఎకో క్లబ్ ఇంచార్జ్, సోషల్ స్టడీస్ సీనియర్ ఉపాధ్యాయులు తోటపల్లి ఆశీర్వాదం ఆధ్వర్యంలో, ఆదర్శ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ డి. అంజయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పచ్చదనం పెంపొందించడం, ప్రకృతిని కాపాడటం ద్వారానే భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించగలమని ఈ పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజేతలకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు.

విద్యార్థులు పర్యావరణ రక్షకులుగా ఎదగాలి: డైరెక్టర్ అల్లం రత్నా రెడ్డి

ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ అల్లం రత్నా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... “నేటి ఆధునిక కాలంలో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో, విద్యార్థి దశ నుండే పిల్లలకు ప్రకృతి పరిరక్షణ, మొక్కలు నాటడం, పచ్చదనం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం. మా పాఠశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన ఇలాంటి పర్యావరణ పోటీల్లోనూ ముందుండి 10 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్ సాధించడం ఎంతో గర్వకారణం. ప్రతి విద్యార్థి ఒక పర్యావరణ రక్షకుడిగా (ఎకో వారియర్) ఎదిగి, తమ పరిసరాలను శుభ్రంగా, పచ్చగా ఉంచుకునేందుకు కృషి చేయాలి. విద్యార్థులను ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఎకో క్లబ్ ఇంచార్జ్ తోటపల్లి ఆశీర్వాదం మరియు ఉపాధ్యాయ బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను” అని పేర్కొన్నారు. ఈ అభినందన మరియు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. మహేశ్వర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) జైపాల్ రెడ్డి, ఏవో శివ, క్యాంపస్ మేనేజర్ మరినేని చంద్రశేఖర్, రెసిడెన్షియల్ కో-ఆర్డినేటర్ డి. కిరణ్ బాబు, సోషల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సైరా బాను, ఇంగ్లీష్ విభాగ ఉపాధ్యాయులు వెంకటేష్, గణిత ఉపాధ్యాయులు కె. సతీష్ కుమార్, రాజేంద్ర, నరేష్, రిసెప్షనిస్ట్ కల్పన, పీఈటీలు నాగరాజు, సతీష్, హాస్టల్ వార్డెన్ సుభాషిని, సీనియర్ ఉపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - మంత్రి వెంకట్ రెడ్డి

నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ

నల్లగొండ, నవంబర్ 13 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి): అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నూతన చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మొత్తం 23,547 మంది లబ్ధిదారులకు నూతన పింఛన్లు మంజూరయ్యాయని, నల్లగొండ నియోజకవర్గ పరిధిలో 8,500 మందికి పైగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు.పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలు గౌరవంగా, ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పించే సంక్షేమ పథకమని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన వారందరికీ చేయూత పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుందని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సినీ ప్రముఖులకు, ప్రజాప్రతినిధులకు చేరువవుతున్న 'ఒక ఊరు కథ'

మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేతుల మీదుగా సినిమా పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ పల్లె నేపథ్యంలో ప్రేమ, రాజకీయాలు, పోలీస్ వ్యవస్థతో తెరకెక్కుతున్న చిత్రం





(త్రినేత్ర ట్రూత్‌లైన్) సిద్దిపేట:

తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ప్రేమ, రాజకీయాలు, పోలీస్ వ్యవస్థ ప్రధాన ఇతివృత్తాలుగా తెరకెక్కుతున్న నూతన తెలుగు చిత్రం 'ఒక ఊరు కథ'కు ప్రజాప్రతినిధుల నుంచి ప్రోత్సాహం లభిస్తోంది. డిసి ఫిలిం బ్యానర్‌పై నిర్మాత, దర్శకుడు దేవేందర్ చందాపురం రూపొందిస్తున్న ఈ సినిమా పోస్టర్‌ను మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు వేర్వేరుగా ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చిత్ర బృందం ఇరువురు ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి సినిమా విశేషాలను వివరించింది. తెలంగాణ పల్లెటూరి జీవనశైలి, గ్రామీణ సంస్కృతి, కుటుంబ అనుబంధాలు, ప్రేమకథ, గ్రామ రాజకీయాలు, పోలీస్ అధికారుల వ్యవస్థ వంటి విభిన్న అంశాలను మేళవిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పల్లె వాతావరణాన్ని సహజత్వంతో వెండితెరపై ఆవిష్కరించడంతో పాటు గ్రామీణ జీవితంలోని భావోద్వేగాలు, రాజకీయ పరిణామాలను కథలో ప్రధానంగా చూపించనున్నారు.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత, దర్శకుడు దేవేందర్ చందాపురం మాట్లాడుతూ.. తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో సహజత్వానికి దగ్గరగా ఉండే వైవిధ్యభరితమైన కథతో 'ఒక ఊరు కథ' సినిమాను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని, ప్రజాప్రతినిధులు పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రోత్సహించడం చిత్ర బృందానికి ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో చిత్ర నిర్మాత, దర్శకుడు దేవేందర్ చందాపురం, హీరో రఘు, హీరోయిన్ భవాని, నటులు భాస్కర్ రెడ్డి, బొమ్మరిలు రవి, సుగుణ, కాస్టింగ్ డైరెక్టర్ కాకినాడ ప్రసాద్ (బాలు) తదితర చిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు. డిసి ఫిలిం బ్యానర్‌పై రూపొందుతున్న 'ఒక ఊరు కథ' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఆరోగ్య ఉపకేంద్రం..

17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి!

చిత్తలూరులో వెంటనే ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలి



శాలిగౌరారం, నవంబర్ 13 (త్రినేత్ర ట్రూత్‌లైన్): శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో సుమారు రూ. 16 లక్షల ప్రజాధనంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నాలుగేళ్లు గడుస్తున్నా ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నల్లగొండ జిల్లా కార్యదర్శి సాగర్, డివిజన్ నాయకులు సిలువేరు జానయ్య విమర్శించారు.శుక్రవారం చిత్తలూరు గ్రామంలో ఈ నెల 17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుమారు 3 వేల జనాభా కలిగిన చిత్తలూరు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాము, తేలు, కుక్కల కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించాలని, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, వైద్య పరికరాలు, అత్యవసర చికిత్స సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య హక్కును కాపాడేందుకు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించకపోతే ఈ నెల 17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాకు చిత్తలూరు గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సాగర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల శంకర్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సిలివేరు సునీత, తుడి శ్రీశైలం, ఇంద్రకంటి శంబయ్య, బోడ శంబయ్య, గిరగాని యాదగిరి, రాజయ్య, వెంకన్న, గాదగాని అండాలు, నీలమ్మ, గుగ్గిళ్ల వెంకటయ్య, యాదగిరి, మరిపెల్లి వీరయ్య, చింతలూరు శంకర్, డేగల యల్లమ్మ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది సీనన్న త్వరగా కోలుకోవాలని ఆలయం, మసీదు, చర్చ్ లలో ప్రత్యేక ప్రార్థనలు.

(త్రినేత్ర ట్రూత్‌లైన్)వేములవాడ :

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాలికి గాయం కావడంతో వారు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షిస్తూ వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూమా ఆది శీనన్న కి కాలికి గాయం కావడం ఎంతో బాధాకరం. వారు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే నాయకులు ఆది శ్రీనివాస్ అన్న.ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, మసీదులో ప్రార్థనలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. మతాలు వేరైనా మా ప్రార్థన ఒక్కటే. దేవుడు ఒక్కడే, మనందరి ఆకాంక్ష ఒక్కటే. ఆది శీనన్న గారు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో, మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో పాల్గొనాలని అన్ని మతాల ప్రార్థనా మందిరాల్లో ప్రార్థనలు చేశాము.ఆయనకు భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని కోరుకుంటున్నాను అని న్యాత నవీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, రూలర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సందెల శశి కుమార,అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, చందుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డి, అర్బన్ కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, అశోక్, జాన్,మధు,తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్జీ కళాశాలలో ఓటు హక్కుపై క్విజ్ పోటీలు

విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఓటు ప్రాధాన్యతపై అవగాహన



నల్లగొండ, నవంబర్ 13 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో శుక్రవారం ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ పరుశురాం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాల కేసులో డీఎంహెచ్ఓ రాహుల్ పాత్రపై కోర్టు ప్రశ్నలు!

రిమాండ్ నివేదికలో పేరు ప్రస్తావన.. అరెస్టు చేయకపోవడానికి కారణాలేమిటి? రూ. 3.50 లక్షలు తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారా? ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్






నల్లగొండ, నవంబర్ 13, త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి:నల్లగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన అక్రమ కారుణ్య నియామకాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని పోలీసులు అరెస్టు చేయగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) రాహుల్ పాత్రపై న్యాయస్థానంలో జరిగిన ప్రశ్నలు, వాదనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కేసు రిమాండ్ నివేదికలోని 12వ పేరాలో డీఎంహెచ్ఓ పేరు ప్రస్తావనకు వచ్చిన నేపథ్యంలో, ఆయనను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని న్యాయమూర్తి ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రశ్నించినట్లు సమాచారం.రూ. 3.50 లక్షలు తీసుకున్నారనే ఆరోపణలపై చర్చఈ వ్యవహారంలో డీఎంహెచ్ఓ రాహుల్ రూ. 3.50 లక్షలు తీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఏమిటి? ఆయన పాత్రపై ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు చేపట్టారు? రిమాండ్ నివేదికలో పేరు ఉన్నప్పటికీ అరెస్టు ఎందుకు చేయలేదనే అంశాలపై న్యాయస్థానం వివరాలు కోరినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలు, వాటికి సంబంధించిన ఆధారాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.అరెస్టు ప్రక్రియ కొనసాగుతోందని కోర్టుకు తెలిపారా?న్యాయమూర్తి ప్రశ్నలకు స్పందించిన ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్.. డీఎంహెచ్ఓ అరెస్టుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని వివరించినట్లు సమాచారం. డిఫెన్స్ న్యాయవాది సైతం తన వాదనల్లో డీఎంహెచ్ఓను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో కేసులో అధికారుల పాత్ర, దర్యాప్తు పురోగతి, తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది.ఏఎన్ఎం ఉద్యోగాల పేరుతో వసూళ్ల ఆరోపణలుకొత్తగా ఏఎన్ఎం ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 2 లక్షల చొప్పున వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఉద్యోగుల సంఘం నాయకుడి వద్దకు రూ. 2 లక్షల పంచాయితీ వెళ్లిందని, రాత్రికి రాత్రే డబ్బుల సర్దుబాటు చేయాలనే చర్చలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటి? డబ్బులు ఎవరు వసూలు చేశారు? ఎవరి వద్దకు చేరాయి? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది.కారుణ్య నియామకాలపై సమగ్ర విచారణ ఎప్పుడు?ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన వారితోపాటు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన వారి నియామక ప్రక్రియను కూడా ప్రభుత్వం పరిశీలించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. నియామకాలకు సంబంధించిన దరఖాస్తులు, అర్హతలు, ధ్రువపత్రాలు, అధికారుల సిఫారసులు, ఆమోదాలపై సమగ్ర విచారణ చేపడితేనే అక్రమాలు జరిగాయా? వాటి వెనుక ఎవరున్నారు? అన్నది స్పష్టమవుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టర్ స్పందనపై ఎదురుచూపులుడీఎంహెచ్ఓపై ఆరోపణలు, కోర్టులో జరిగిన ప్రశ్నల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం వైఖరిపై చర్చ జరుగుతోంది. ఈ ఆరోపణలపై శాఖావరమైన విచారణకు ఆదేశించారా? ఉన్నతాధికారుల పర్యవేక్షణలో విచారణ జరుగుతోందా? ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు? అనే ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.దర్యాప్తులో పారదర్శకతే కీలకంకారుణ్య నియామకాల కేసులో అసలు సూత్రధారులు ఎవరు? తెరవెనుక ఉండి వ్యవహారాన్ని నడిపించిన వారెవరు? డబ్బుల వసూళ్ల ఆరోపణల్లో ఎవరెవరి పాత్ర ఉంది? రిమాండ్ నివేదికలో పేరు ప్రస్తావనకు వచ్చిన అధికారిపై తదుపరి చర్యలేమిటి? అన్న ప్రశ్నలకు పోలీసు శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరి పాత్రను ఆధారాల ఆధారంగా నిష్పక్షపాతంగా విచారించి, నిజానిజాలను ప్రజల ముందుంచాలి. ఆరోపణలు నిర్ధారణ అయ్యే వరకు ఎవరి బాధ్యతనూ ముందుగానే తేల్చకుండా, చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే ఈ కేసులో కీలకం.

వారణాసి' తర్వాత 'మహాభారతం'పైనే రాజమౌళి ఫోకస్?



వారణాసి తర్వాత రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ మహాభారతంపై దృష్టి పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ భారీ చిత్రానికి రామాయణ నిర్మాత నమిత్ మల్హోత్రా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తు న్నాయి. అయితే దీనిపై రాజమౌళి నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజ మౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో -వారణాసి- అనే భారీ అడ్వెంచర్ కం ఫాంటసీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా పూర్తయిన వెంటనే అతడు తన డ్రీమ్ ప్రాజెక్ట్ -మహాభారతం-పైనే పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టబోతున్నారనే వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పటి నుంచో అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పట్టాలెక్కించే ఆలోచనలో జక్కన్న ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.ఇటీవల విడుదలైన నితీష్ తివారీ -రామాయణ- చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లు రాబడుతూ సంచలనం సృష్టిస్తున్న నేపథ్యంలో.. రాజమౌళి మహాభారతాన్ని ఎంచుకోవడం సరైన నిర్ణయమని సినీ అభిమానులు, విశ్లేషకులు భావిస్తున్నారు. భారతీయ ఇతిహాసాలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను -రామాయణ- మరోసారి నిరూపించిందని.. అలాంటిది రాజమౌళి విజన్ తోడైతే -మహాభారతం- ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ మార్కెట్‌లో మరెన్నో రెట్లు పెంచుతుందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరో ఆసక్తికరమైన గాసిప్ కూడా వినిపిస్తోంది. -రామాయణ- చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నిర్మాత నమిత్ మల్హోత్రా.. రాజమౌళి -మహాభారతం- కోసం కూడా భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారట. హాలీవుడ్ స్థాయి వీఎఫ్ఎక్స్, నిర్మాణ విలువలతో ఈ మహాకావ్యాన్ని రూపొందించడానికి ఆయన ముందుకు రావొచ్చని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతానికి ఇదంతా కేవలం సినీ వర్గాల్లో వినిపిస్తున్న గాసిప్ మాత్రమే..కానీ ఇది నిజం కావాలని కోట్లాది మంది సినీ ప్రియులు కోరుకుంటున్నారు. -వారణాసి- తర్వాత రాజమౌళి నుంచి తదుపరి ప్రాజెక్ట్ మహాభారతమే అయితే.. భారతీయ సినిమా చరిత్రలో మరో సంచలనం నమోదైనట్టేనని విశ్లేషణ మొదలైందిఅయితే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్ట్ -మహాభారతం- ఎందుకు ఇంత ఆలస్యమైంది? ఈ ప్రాజెక్ట్ గురించి బాహుబలి చిత్రీకరణ సమయంలోనే ప్రచారం తెరపైకి వచ్చినా కానీ అప్పటి నుంచి ఇది రకరకాల కారణాలతో పాజిబుల్ కాలేదు. జక్కన్న టాలీవుడ్ లో పలువురు నిర్మాతలకు ఇచ్చిన కమిట్ మెంట్లను ఫుల్ ఫిల్ చేసే పనిలో పడ్డాడు. ఎట్టకేలకు అన్ని కమిట్ మెంట్లు పూర్తయాక తన డ్రీమ్ ప్రాజెక్ట్ పై ఫోకస్ చేస్తున్నాడని ప్రచారం తెరపైకొచ్చింది. అయితే దీనికి అధికారిక కన్ఫర్మేషన్ రాజమౌళి నుంచి రావాల్సి ఉంది.

భారత్ లో పెళ్లి ఐడియా ఇచ్చింది హిబ్బీనా!

ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ పెళ్లి భారత్‌లోనే జరగడానికి గల కారణాన్ని పీసీ తాజాగా వెల్లడించారు.



తొలుత ప్రైవేట్ ఐలాండ్‌లో పెళ్లి చేసుకోవాలని ప్రియాంక భావించారట. అయితే తన సంస్కృతి, సంప్రదాయాల మధ్య భారత్‌లోనే వివాహం చేసుకోవాలని నిక్ పట్టుబట్టినట్లు తెలిపారు. దీంతో జోధ్‌పూర్‌లోని ఉమైద్ భవన్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరిగింది. గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా-పాప్ సింగర్ నిక్ జోనాస్‌ల వివాహం రాజాస్థాన్ లోని జోధ్‌పూర్ ఉమైద్ భవన్ ప్యాలెస్‌లో ఎంత వైభవంగా జరిగిందో తెలిసిందే. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితు, స్నేహితులు, సెలబ్రిటీల సమక్షంలో పీసీ-నిక్ ఒకటయ్యారు. మరి విదేశీయుడైన నిక్ జోనాస్ వివాహం తన సొంత దేశమైనా అమెరికాలో ఎందుకు పెట్టుకోలేదు? భారత్ లోనే ఎందుకు వివాహం జరిగిందంటే? వేదిక విషయంలో తెరవెనుక జరిగిన ఓ ఆసక్తికర విషయాన్ని ప్రియాంక చోప్రా తాజాగా బయట పెట్టారు. వివరాల్లోకి వెళ్తే..వాస్తవానికి ప్రియాంక ఓ ప్రైవేట్ ఐలాండ్‌లో సన్నిహితుల మధ్య పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేసారుట. కానీ నిక్ జోనాస్ మాత్రం అందుకు భిన్నంగా భారత్‌లోనే వివాహం చేసుకోవాలని పట్టుబట్టారట. ఇద్దరు వివాహ వేదిక గురించి చర్చించుకుంటున్న సమయంలో ప్రపంచానికి దూరంగా ప్రైవేట్ ఐలాండ్‌లో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని ప్రియాంక సూచించారట. ఆ ఐడియా విన్న వెంటనే నిక్ జోనాస్ ఆశ్చర్యపోయారుట. మనం ఇండియాలో ఎందుకు పెళ్లి చేసుకోకూడదు? నీ సంస్కృతి, సంప్రదాయాల మధ్య నీ సొంత దేశంలోనే వివాహం జరగాలని నిక్ అన్నట్లు ప్రియాంక వెల్లడించారు నిక్ తీసుకున్న నిర్ణయం తనకెంతో ఆనందాన్ని.. గర్వాన్ని ఇచ్చిందని ప్రియాంక ఎమోషనల్ అయ్యారు. ఒక విదేశీయుడై ఉండి కూడా భారతీయ సంప్రదాయాలకు.. తన కుటుంబానికి నిక్ ఇచ్చిన గౌరవం చూసి తాను ఎంతో ముగ్ధురాలయ్యానని పీసీ పేర్కొన్నారు. అటుపై ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో రాజస్థాన్‌లోని చారిత్రాత్మక ఉమైద్ భవన్ ప్యాలెస్‌ను వేదికగా ఎంచుకుని హిందు - క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం మూడు రోజుల పాటు అట్టహాసంగా వివాహం చేసుకున్నారు. ఈ వేడుక పెళ్లిలా కాకుండా రెండు భిన్న సంస్కృతుల కలయికగా నిలిచిందని పీసీ గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా నిక్ జోనాస్ భారతీయ పెళ్లి వేడుకల్లోని ప్రతి ఆచారాన్ని ఎంతో ఆసక్తిగా.. భక్తిశ్రద్ధలతో పాటించడం పీసీ కుటుంబ సభ్యులందరినీ ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. ఒకవేళ పీసీ అనుకున్నట్లు ఐలాండ్‌లో పెళ్లి చేసుకుంటే? ఇలాంటి మధురమైన జ్ఞాపకాలు.. కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలు కోల్పోయే వాళ్లమని అభిప్రాయపడ్డారు. అలా జోడీ భారత్ లో వివాహం చేసుకున్నారు. ఇక పీసీ సినిమాల విషయానికి వస్తే -వారణాసి- సినిమాతో అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే గ్లోబల్ స్థాయిలో పీసీ రేంజ్ రెట్టింపు అవుతుంది. ఎందుకంటే ఈ సినిమా ఏకంగా 120 దేశాల్లో రిలీజ్ అవుతుంది. పీసీ ఇప్పటికే హాలీవుడ్ కి సుపరిచితమైన నటి కావడంతో ఈ విజయం అమ్మడికి మరింత కలిసొస్తుంది.

షాకింగ్: బాలీవుడ్ మెగాస్టార్ కుటుంబంలో ఆస్తి వివాదాలు?

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్‌కు ఒకేసారి మూడు సమస్యలు ఎదురయ్యాయి. ఆయన నివాసం జల్సాకు బాంబు బెదిరింపులు రావడంతో పాటు, ఆ బంగ్లాపై వారసత్వ హక్కుల వివాదం మొదలైంది. అమితాబ్ సోదరుడి భార్య రమోలా.. జయా బచ్చన్‌కు 1993లో జరిగిన గిఫ్ట్ డీడ్‌ను కోర్టులో సవాలు చేశారు. మరోవైపు జయా తల్లి ఇందిరా బాధురి (95) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఓవైపు మెగాస్టార్ ఇంటికి గ్యాంగ్ స్టర్ బెదిరింపులు.. మరోవైపు ఆస్తి తగాదా..! ఇంకోవైపు ఆయన అత్త గారు హాస్పిటలైజేష్. ముంబై పరిశ్రమలో ప్రస్తుతం ఈ మూడు ఘటనలపైనా పెద్ద చర్చ సాగుతోంది. ఒకేసారి బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ అన్నిటినీ సమర్థంగా ఎదుర్కొంటున్నారు. ఆయన మొక్కవోని ధీక్షతో నటన పరంగా తన కమిట్ మెంట్లను పూర్తి చేస్తూనే, రోజువారీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. అదే సమయంలో అభిమానులను కూడా పలకరిస్తున్నారు. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ వారసత్వ సంపదగా, సొంత ఇల్లుగా ప్రచారంలో ఉన్న -జల్సా- కుటుంబ వివాదానికి కారణమైంది. జయా బచ్చన్‌కు ప్రతిష్టాత్మక బంగ్లాను బదిలీ చేసే బహుమతి పత్రాన్ని అమితాబ్ సోదరుడు (తమ్ముడు) అజితాబ్ బచ్చన్ భార్య రమోలా కోర్టులో సవాలు చేశారు. ప్రస్తుతం జల్సా బంగ్లా గురించిన వివాదం నడుస్తుండగానే...మరోవైపు ఆ ఇంటికి ఈమెయిల్ ద్వారా ఇప్పటికే మూడు సార్లు బాంబు బెదిరింపులు ఎదురవ్వడం కలకలం రేపింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పనేనా? ఇది అంటూ ముంబై పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. ఇంతలోనే ఇప్పుడు ఊహించని లీగల్ ట్విస్టు ఆశ్చర్యపరిచింది. అమితాబ్ వదిన గారు జల్సా ఇంటి వారసత్వ హక్కులపై కోర్టులో సవాల్ చేయడంతో ఈ వివాదంపై ఇండస్ట్రీలో గుసగుసలు మొదలయ్యాయి. ఇదే సమయంలో అమితాబ్ బచ్చన్ అత్త గారైన ఇందిరా బాధురి (జయాబచ్చన్ తల్లి- వయసు 95) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారనే వార్త అందింది. అయితే వయసు సంబంధ సమస్యలతో పాటు హార్ట్ సంబంధ సమస్యలకు చికిత్స పొందుతున్న ఆమె కోలుకుంటున్నారని సమాచారం. ఇవి మూడూ మూడు భిన్నమైన ఘటనలు. కానీ ఒకే సమయంలో మీడియాలో హాట్ టాపిగ్గా మారాయి. అసలు -జల్సా- ఎలా వివాదంలోకి వచ్చింది? అసలు జల్సా వివాదం పూర్వాపరాల్లోకి వెళితే... నిజానికి ఈ భవంతిని జయాబచ్చన్ గిఫ్ట్ డీడ్ గా పొందారు. అయితే అమితాబ్ తమ్ముడు అజితాబ్ బచ్చన్ భార్య రమోలా బచ్చన్.. 1993లో జయా బచ్చన్ పేరిట జరిగిన గిఫ్ట్ డీడ్‌ను సవాలు చేస్తూ గత ఏడు నెలలుగా రిజిస్ట్రేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. తనకు తెలియకుండా.. తన అనుమతి లేకుండానే ఈ బదిలీ జరిగిందని ఆమె ఆరోపిస్తున్నారు. కపోల్ హౌసింగ్ సొసైటీ రికార్డుల్లో జయా బచ్చన్ పేరు ఉన్నా.. ప్రభుత్వ ప్రాపర్టీ కార్డులో ఇప్పటికీ తన పేరే ఉందని.. దానిని తొలగించే ప్రయత్నాలు జరగడంతోనే ఈ వివాదం తెరపైకి వచ్చిందని రమోలా పేర్కొన్నారు. అంతేకాకుండా 1993 నాటి ఆ గిఫ్ట్ డీడ్‌ను ఎలాంటి స్టాంప్ డ్యూటీ చెల్లించకుండా.. సాక్షులు లేకుండా తెల్ల కాగితంపై తయారు చేశారని.. తర్వాత -అభయ్ యోజన- పథకం కింద దానిని క్రమబద్ధీకరించిన తీరుపైనా అమితాబ్ సోదరుని భార్య రమోలా అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం ప్రస్తుతం అంధేరిలోని కో-ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరగా.. ఫిర్యాదు అందినట్లు ధృవీకరించిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఫయాజ్ ములానీ విచారణ ప్రారంభించి ప్రతివాదులను వివరణ కోరినట్లు తెలిపారు. గతంలో నిర్మాత ఎన్.సి. సిప్పీ వద్ద ఉన్న ఈ బంగ్లాను 1982లో -సత్తే పే సత్తా- సినిమా పారితోషికంగా అమితాబ్ పొందినట్లు కథనాలు వచ్చాయి. దశాబ్దాలుగా బచ్చన్ కుటుంబానికి చిరునామాగా నిలిచిన -జల్సా-పై ఇప్పుడు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. కాగా ఈ వివాదంపై అమితాబ్, జయా బచ్చన్ ఇంకా స్పందించాల్సి ఉంది.

హైదరాబాద్‌లో సోఫాలు అమ్మి.. ముంబైలో 16 కోట్ల ఇల్లు కొన్న హీరో!

హైదరాబాద్‌లో సోఫాలు అమ్మిన స్థాయి నుంచి బాలీవుడ్ హీరోగా ఎదిగిన హర్షవర్ధన్ రాణే ఇప్పుడు ముంబైలో రూ.16 కోట్ల విలువైన విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేసినట్లు సమాచారం. తెలుగులో



వరుస ఫ్లాపుల తర్వాత 'సనం తేరీ కసమ్' రీ-రిలీజ్ విజయంతో ఆయనకు గుర్తింపు పెరిగింది. ప్రస్తుతం 'ఫోర్స్ 3', 'పోలీస్ కంపెనీ' చిత్రాల్లో నటిస్తున్నారు. హైదరాబాద్‌లో సోఫాలు అమ్మాడు.. కట్ చేస్తే ఆడిషన్స్ కి వెళ్లి హీరో అయ్యాడు. భూమిక నిర్మించిన -తకిట తకిట-లో నటించాడు. మొదటి సినిమా డిజాస్టర్. నిర్మాతలు తీవ్ర అప్పుల్లో కూరుకుపోయారని టాక్ వచ్చింది. ఆ తర్వాతా ఈ హీరోకి అన్నీ ఫ్లాపులే. చివరికి తెలుగు పరిశ్రమ వదిలేసి ముంబైకి వెళ్లాడు. బాలీవుడ్ లో షైన్ అయ్యాడు. అక్కడ నెమ్మదిగా సోలో హీరోగా అవకాశాలు అందుకున్నాడు. అయినా విజయాలు దక్కలేదు. చివరికి తన సినిమా మొదటి సినిమా ఫ్లాపై.. రెండో సినిమా రెండో రిలీజ్ తో బంపర్ హిట్ కొట్టి ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసాడు. ఇప్పుడు ఏకంగా ముంబైలో రూ. 15-16 కోట్ల విలువైన విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేశారు. ఇదంతా ఎవరి గురించి? అంటే... యంగ్ హీరో హర్షవర్ధన్ రాణే గురించే. కెరీర్ ఆద్యంతం ఫ్లాపులు ఎదుర్కొని కూడా పోరాటం సాగించిన ఈ హీరోకి విజయవాడ మూలాలు ఉన్నాయి. తాజా సమాచారం మేరకు.. హర్షవర్ధన్ రాణే ముంబైలోని ఓ పోష్ ఏరియాలో సొంత ఇంటిని కొనుగోలు చేసేందుకు ఏకంగా లోటస్ బిల్డర్స్ వద్ద 16 కోట్లు పెట్టాడనేది నమ్మశక్యం కాని వార్త. ఆసక్తికరంగా అతడు గతంలో ముంబైలోని మధ్ ఐల్యాండ్ లోని 2 ఫ్లాట్లను 12 కోట్లకు కొనుగోలు చేసాడు. ఇప్పుడు మరోసారి సిరాస్థిపై భారీ పెట్టుబడి పెట్టాడు. హీరో అవ్వడం వెయ్యి జన్మల ణ్యఫలం అని ఓ ప్రముఖ నిర్మాత ఎందుకు అన్నారో ఇప్పుడు హర్షవర్ధన్ ాణే ప్రయాణం చూస్తే అర్థమవుతుంది. ఫ్లాపుల నుంచి విజయాల వైపు ళ్లడం, అక్కడ బాగా సంపాదించడం.. సొంతంగా కోట్లాది రూపాయల ట్టుబడితో ఆస్తులు కొనడం అంటే ఆషామాషీ కాదు. దీని కోసం ర్షవర్ధన్ తీవ్రంగా శ్రమించాడు. హీరోగా నిలదొక్కుకునేందుకు చాలా దుర్కొన్నాడు. ఇక యువహీరోల్లో పర్ఫెక్ట్ ఫిట్నెస్ మెయింటెయిన్ చేయడమే కుండా.. నటనలోను పరిణతి చెందాడు. పర్ఫెక్ట్ ఫిజిక్ తో అందరి ష్టిని ఆకర్షిస్తున్నాడు. అంతేకాదు.. ఇతర హిందీ హీరోల్లానే ఫానాయికలతో ఎఫైర్లు కూడా సాగించడం అతడి ప్రత్యేకత. ఖద్గం ్యాటీ కిమ్ శర్మతో కొన్నాళ్ల పాటు డేటింగ్ చేసిన ఘనత ఇతడిది. తడి బ్యాక్ గ్రౌండ్ ని పరిశీలిస్తే.. ఒకప్పుడు హైదరాబాద్ సికిందరాబాద్ రియాలో రోడ్ పక్కన ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో సేల్స్‌మెన్‌గా సోఫాలు అమ్ముతూ జీవనం సాగించాడు.. అక్కడ పాత సోఫాల్ని రిపేర్లు చేసి అమ్మేవాడు. కానీ నేడు ముంబైలో ఏకంగా రూ. 16 కోట్ల విలువైన విలాసవంతమైన ఇంటికి యజమాని అయ్యాడు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు. హర్షవర్ధన్ రాణే సాధారణ మధ్యతరగతి స్థాయి నుంచి.. ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి నేడు స్టార్ హోదాను అందుకున్న ఈ ప్రయాణం ఎందరికో స్ఫూర్తి. నటుడు కావాలనే బలమైన కోరికతో హైదరాబాద్‌లో చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూనే ఆడిషన్స్ ఇచ్చిన హర్షవర్ధన్.. టాలీవుడ్ లో నటుడు అయినా కానీ.. ఆశించిన స్థాయిలో విజయాలు దక్కలేదు. వరుస ఫ్లాపులతో కెరీర్ సందిగ్ధంలో పడినా కానీ.. నిరాశ చెందకుండా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ముంబై బాట పట్టారు. బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత హర్షవర్ధన్ రాణే దశ తిరిగింది. హిందీలో అతడు నటించిన రెండో సినిమా -సనం తేరీ కసమ్- రీ-రిలీజ్ బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్‌గా నిలవడంతో రాత్రికి రాత్రే స్టార్ ఇమేజ్ సొంతమైంది. అక్కడి ప్రేక్షకులకు అతడి నటన, స్క్రీన్ ప్రెజెన్స్ విపరీతంగా నచ్చేయడంతో ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తూ అత్యంత బిజీ హీరోగా మారిపోయారు.

రామాయణ 2' స్లాట్ లోకి 'వారణాసి'? నిజమేనా?

ఇండియన్ సినిమా నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా అనౌన్స్ చేసి తెరకెక్కించిన భారీ సినిమాలు మాత్రం రెండే అని చెప్పాలి. పూర్తిగా అంతర్జాతీయ మార్కెట్ ని టార్గెట్ చేస్తూ ఐమ్యాక్స్ వెర్షన్ లో తెరకెక్కించిన ఆ రెండు సినిమాలే వారణాసి, రామాయణ. అయితే వీటిలో ఆల్రెడీ రామాయణ విడుదల అయ్యింది. ఇక నెక్స్ట్ అంతా రాజమౌళి, మహేష్ ల వారణాసి కోసమే ఎదురు చూస్తున్నారు. కొత్త సినిమా వార్తలుఅయితే ఈ సినిమా విడుదలని ఎప్పుడో ఏప్రిల్ 7 అని లాక్ చేశారు. అయితే రాజమౌళి సినిమాలకి రికార్డులు, వాయిదాలు కొత్తేమి కాదు అలానే గత కొంత కాలంగా వారణాసి వాయిదా వార్తలు కూడా వైరల్ గా మారాయి. కానీ లేటెస్ట్ గా రామాయణ 2 విడుదల కావాల్సిన స్లాట్ లోకి వారణాసి వెళుతుందా అనే రూమర్స్ ఇపుడు మొదలయ్యాయి.నిజానికి రామాయణ పార్ట్ 2 ని మేకర్స్ వచ్చే ఏడాది దీపావళికి లాక్ చేశారు. కానీ మొన్న పార్ట్ 1 విడుదలతో సినిమా మరో ఏడాది వాయిదా వేసినట్టుగా 2028 దీపావళికి కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ ఖాళీని వారణాసి పూరిస్తుంది అని కొత్త రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉందో, మేకర్స్ ఏమన్నా అప్డేట్ ఇచ్చి రిలీజ్ ని కన్ఫర్మ్ చేస్తారో లేదో చూడాలి.



Editor, Publiser & Owned by PERIKA ABHILASH, Address: 2-1-243/25/A, AMBEDKAR NAGAR, NALGONDA, TELANGANA-508001.
Printing: KOLANU PRINTERS H. NO: 6-2-1058, PLOT NO. 10, OLD VT COLONY, HYD ROAD, NALGONDA, TELANGANA-508001.